ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 05.09.2026 సమయం: 15.00 గంటలు

ముఖ్యాంశాలు

1. నాణ్యమైన విద్య ద్వారానే వికసిత భారత్ కల సాధ్యమవుతుందని, ఉపాధ్యాయులను గౌరవించే సమాజమే నిజమైన అభివృద్ధి చెందిన సమాజమని రాష్ట్రపతి ద్రౌపది ముర్మ అన్నారు.

2. ఉపాధ్యాయులు టెక్స్ట బుక్ లను దాటి విద్యార్థుల బాల్యాన్ని , భవిష్యత్తును కూడా కాపాడాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు.

3. విద్యార్థుల్లో ఆత్మ విశ్వాసం పెంపొందించేందుకు నిరంతరం శ్రమించే ఉపాధ్యాయులను గుర్తు చేసుకునేందుకు ఉపధ్యాయుల దినోత్సవం ఓ గొప్ప సందర్భమని కేంద్ర విద్యా మంత్రి ప్రహ్లాద్ జోషి అన్నారు.

4. చైనా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ లో పురుషుల డబుల్స్ లో సాత్విక్ సాయిరాజ్ రంకిరెడ్డి, చిరాగ్ శెట్టి సెమీ ఫైనల్స్ లో మలేషియాకి చెందిన ప్రత్యర్థులతో ఈరోజు తలపడతారు.

**REV. PREZ- TEACHERS AWARD**

నాణ్యమైన విద్య ద్వారానే వికసిత భారత్ కల సాధ్యమవుతుందని, ఉపాధ్యాయులను గౌరవించే సమాజమే నిజమైన అభివృద్ధి చెందిన సమాజమని రాష్ట్రపతి ద్రౌపది ముర్మ పేర్కొన్నారు. ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకుని న్యూఢిల్లీలో జరిగిన జాతీయ ఉపాధ్యాయ

పురస్కారాలు - 2026 ప్రదానోత్సవంలో పాల్గొని రాష్ట్రపతి ప్రసంగిస్తూ... దేశాన్ని జ్ఞాన శక్తిగా నిలపడంతో పాటు ప్రపంచానికే నైపుణ్య రాజధానిగా తీర్చిదిద్దడమే నవభారత ప్రాధాన్యతని ముర్ము తెలిపారు. నిబద్ధత కలిగిన ఉపాధ్యాయులే దేశ నిర్మాణంలో ముందుండే ప్రధాన శిల్పులని, మహిళల హక్కులు, విద్యాభివృద్ధికి సావిత్రీబాయి ఫూలే చేసిన విశేష కృషిని ఈ సందర్భంగా రాష్ట్రపతి గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు, కేంద్ర ప్రభుత్వ సంస్థలకు చెందిన 48 మంది ఉత్తమ పాఠశాల ఉపాధ్యాయులకు రాష్ట్రపతి జాతీయ పురస్కారాలను అందజేశారు. వీరితో పాటు ఉన్నత విద్యా సంస్థలు, పాలిటెక్నిక్ కళాశాలలకు చెందిన మరో 21 మంది అధ్యాపకులకు కూడా జాతీయ అవార్డులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పురస్కార గ్రహీతల విశిష్ట సేవలను వివరిస్తూ రూపొందించిన లఘు చిత్రాలను కూడా ప్రదర్శించారు. ఈ వేడుకలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి, విద్యాశాఖ సహాయ మంత్రులు జయంత్ సింగ్, డాక్టర్ సుకాంత మజుందార్లతో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**NSD**

**REV. PM- TEACHERS DAY:**

ఉపాధ్యాయులు కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా, విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడంతో పాటు వారి బాల్యాన్ని కాపాడడంలో మరింత కీలక పాత్ర పోషించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. న్యూఢిల్లీలో నిన్న జాతీయ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలతో సంభాషించిన సందర్భంగా మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. ఉపాధ్యాయులతో తన సంభాషణకు సంబంధించిన ముఖ్యాచిత్రాలను సోషల్ మీడియా పోస్ట్‌లో పంచుకుంటూ మోదీ... ప్రతి విద్యార్థిలోని చిన్నారి మనస్తత్వాన్ని ఉపాధ్యాయులు ఎప్పుడూ సజీవంగా ఉంచాలని, అందుకోసం వారు తమలోని బాల్యాన్ని కూడా కాపాడుకోవాలని ప్రధాని చెప్పారు. పిల్లలలో వాస్తవమైన మార్పు రావాలంటే ఉపాధ్యాయులు కేవలం సిలబస్‌కే పరిమితం కాకుండా వారి జీవితంలో భాగం కావాలని మోదీ స్పష్టం చేశారు. ప్రధాన ఆరోగ్య సామాజిక సమస్యలను ప్రస్తావిస్తూ మోదీ.... పిల్లలలో విపరీతమైన స్క్రీన్ టైమ్ పెరుగుతుండటంపై

ఆందోళన వ్యక్తం చేశారు. స్క్రీన్ వ్యసనాన్ని తగ్గించడానికి క్రీడలు, బహిరంగ కార్యకలాపాలు సృజనాత్మక అభిరుచులను ప్రోత్సహించడం ప్రభావవంతమైన మార్గాలని ప్రధాన మంత్రి సూచించారు.

బైట్ ... ప్రధానమంత్రి మోదీ

**NSD**

**JOSHI- TEACHER DAY MSG:**

ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తును జ్ఞానం, నైపుణ్యాలు, ఆత్మవిశ్వాసంతో తీర్చిదిద్దుతారని కేంద్ర విద్యాశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి పేర్కొన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సోషల్ మీడియా పోస్ట్‌లో వీడియో సందేశాన్ని పంచుకుంటూ మంత్రి... గొప్ప విద్యావేత్త, తత్వవేత్త, ఉపాధ్యాయులు అయిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్‌కు నివాళులు అర్పించారు. రాధాకృష్ణన్ ఒక దూరదృష్టి గల ఉపాధ్యాయులని, బోధన పట్ల ఆయన చూపిన అంకితభావం, అందించిన సేవలు నేటికీ అందరికీ స్ఫూర్తిదాయకమని మంత్రి అన్నారు. విద్యార్థులలో ఏకాగ్రత, నైపుణ్యాలు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడానికి నిరంతరం శ్రమిస్తున్న ఉపాధ్యాయులను సత్కరించడానికి ఉపాధ్యాయ దినోత్సవం ఒక చక్కని అవకాశాన్ని కల్పిస్తుందని ప్రహ్లాద్ జోషి తెలిపారు.

బైట్ ... ప్రహ్లాద్ జోషి

నూతన ఆవిష్కరణలు, సాంకేతికత, సమ్మిళిత విద్య, క్రీడలు, కళలు, నైపుణ్యాల ద్వారా విద్యార్థులకు మెరుగైన అవకాశాలను అందించడంలో ఉపాధ్యాయులు విశేష కృషి చేశారని మంత్రి కొనియాడారు.

**NSD**

**PM-SRCC ADDRESS:**

న్యూఢిల్లీలోని శ్రీరామ్ కాలేజ్ ఆఫ్ కామర్స్ (**SRCC**) శతాబ్ది వేడుకల్లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు పాల్గొననున్నారు. ఢిల్లీ విశ్వవిద్యాలయ పరిధిలోని శ్రీరామ్ కాలేజ్ ఆఫ్ కామర్స్ భారతదేశంలోని అత్యున్నత విద్యా సంస్థలలో ఒకటిగా, వాణిజ్యం, ఆర్థిక శాస్త్రం, మేనేజ్‌మెంట్

రంగాలలో ప్రముఖ అభ్యాస కేంద్రంగా విరాజిల్లుతోంది. ప్రముఖ పారిశ్రామికవేత్త, దాత సర్ శ్రీరామ్ ద్వారా 1926లో స్థాపించబడిన ఈ కళాశాల, ఒక శతాబ్ద కాలంలో ఎంతోమంది పండితులు, నిపుణులు, పాలనాధికారులు, పారిశ్రామికవేత్తలు, విధానకర్తలు, దేశ నిర్మాణకర్తలను తీర్చిదిద్దింది. సమాజం పునాదిని లోపేతం చేయడంలో ఉపాధ్యాయులు, విద్యావేత్తల అందించిన సేవలను దేశం గౌరవిస్తున్న తరుణంలో ఈ శతాబ్ది వేడుకలు ఉపాధ్యాయ దినోత్సవం రోజున జరుగుతుండటం విశేషం.

**NSD**

**SHAH-PARA ARCHERY**:

కేంద్ర హోంమంత్రి అమిత్ షా న్యూఢిల్లీ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ప్రపంచ ఆర్చరీ పారా సిరీస్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రపంచంలోనే అతిపెద్ద క్రీడా కేంద్రంగా నిలిచే దిశగా, భారత్ వేగంగా అడుగులు వేస్తోందని తెలిపారు. అన్ని రకాల క్రీడలకు శిక్షణ ఇవ్వడంతో పాటు, ఆధునిక క్రీడా సౌకర్యాలు పరికరాల తయారీకి భారత్ ప్రధాన కేంద్రంగా మారుతుందని మంత్రి విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ టోర్నమెంట్‌లో భూటాన్, బ్రిటన్, చైనా, బంగ్లాదేశ్, ఫ్రాన్స్, జర్మనీ, ఇండోనేషియా ,అమెరికా సహా మొత్తం 19 దేశాల నుండి క్రీడాకారులు పాల్గొంటున్నారని తెలిపారు. అలాగే 2030 కామన్వెల్త్ గేమ్స్‌కు శతాబ్ది ఉత్సవ వేదికగా అహ్మదాబాద్ ఆతిథ్యమివ్వనుండటం గర్వకారణమని అమిత్ షా పేర్కొన్నారు.

**NSD**

**HM-GOA VISIT**:

కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈరోజు నుంచి మూడు రోజుల పాటు గోవాలో పర్యటించనున్నారు. అమిత్ షా అధ్యక్షతన హోంమంత్రిత్వ శాఖలోని వివిధ విభాగాలకు చెందిన గోవా సంబంధిత అంశాలపై రేపు సమావేశం జరగనుంది. అనంతరం మత్తుపదార్థాల అంశం పై నిర్వహించే విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొంటారు. రేపు సాయంత్రం 'అటల్ భవన్' వద్ద నూతనంగా నిర్మించిన బీజేపీ రాష్ట్ర కార్యాలయ భవనాన్ని అమిత్ షా ప్రారంభిస్తారు. అలాగే

పార్టీ రాష్ట్ర కోర్ కమిటీ సమావేశానికి కూడా అమిత్ షా అధ్యక్షతన అధ్యక్షత వహిస్తారు. సోమవారం నాడు, కేంద్ర హోంమంత్రి పశ్చిమ జోనల్ కౌన్సిల్ సమావేశంతో పాటు గోవా పోలీసుల ప్రెసిడెంట్స్ కలర్స్ అవార్డు ఉత్సవంలో పాల్గొంటారు.

**NSD**

## S JAISHANKAR-UN ADDRESS:

విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ ఈనెల 26న జరిగే ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ వార్షిక ఉన్నత స్థాయి సమావేశంలో ప్రసంగిస్తారు. ఈనెల 22 నుండి 28 వరకు జరగనున్న జనరల్ డిబేట్ మధ్యాహ్న సెషన్‌లో జైశంకర్ ప్రసంగిస్తారు. హార్ముజ్ జలసంధిలో అంతరాయాల కారణంగా పెరుగుతున్న ఆహార, ఇంధన ధరలతో పాటు భౌగోళిక రాజకీయ సంఘర్షణలు, పెరుగుతున్న ఆర్థిక ఒత్తిళ్ల నేపథ్యంలో ఈ ఉన్నత స్థాయి సమావేశం జరగనుంది. సముద్ర మట్టాలు పెరగడం వల్ల ముంచుకొస్తున్న ముప్పు, సంసిద్ధత, ప్రతిస్పందన, వాతావరణ మార్పులపై చర్య వంటి పలు అత్యవసర ప్రపంచ సమస్యలపై యూఎన్ జనరల్ అసెంబ్లీ ఉన్నత స్థాయి చర్చలు జరగనున్నాయి.

**NSD**

## BADMINTON-CHINA MASTERS:

బ్యాడ్మింటన్‌లో, షెన్‌జెన్ వేదికగా జరుగుతున్న చైనా మాస్టర్స్ టోర్నమెంట్‌లో ఈరోజు జరిగే పురుషుల డబుల్స్ సెమీఫైనల్‌లో భారత జోడీ సాత్విక్‌సాయిరాజ్ రంకిరెడ్డి, చిరాగ్ శెట్టి, మలేషియాకు చెందిన నూర్ మొహద్ అజ్రియన్ అయూబ్, టాన్ వీ కియాంగ్ జోడీతో తలపడనుంది. నిన్న జరిగిన క్వార్టర్ ఫైనల్ లో డెన్మార్క్ జోడిపై భారత జంట విజయం సాధించింది. ఈ విజయంతో సాత్విక్-చిరాగ్ జంట వరుసగా నాల్గవసారి చైనా మాస్టర్స్ సెమీ ఫైనల్‌కు చేరుకుంది.

NSD

**MANOHAR LAL - SWACCHATA CAMPAIGN**

కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఈరోజు స్వచ్ఛతే సేవ 2026 సంసిద్ధతపై సమీక్షించేందుకు జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్, పలువురు ఉన్నతాధికారులతో అంతర్-మంత్రిత్వ శాఖల వర్చువల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ ఎడిషన్ లో పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన భారత్ నిర్మించాలనే లక్ష్యంతో ప్రచారం ప్రారంభించనున్నట్లు సామాజిక మాధ్యమంలో మంత్రి పేర్కొన్నారు. ఈ ప్రచారంలో పౌరులందరూ భాగస్వాములై, స్వచ్ఛతా హి సేవ ను నిజమైన ప్రజా ఉద్యమంగా మార్చాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ఏడాది స్వచ్ఛతే సేవ ప్రచారం ఈనెల 17వ తేదీ నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు నిర్వహిస్తారు.

**NSD**

**NEPAL-INDIAN EVACUEES**:

నేపాల్‌లో వరద ప్రభావిత త్రిశూలి బజార్ ప్రాంతం నుండి ఐదేళ్ల బాలుడితో సహా మరో ముగ్గురు భారతీయ పౌరులను రక్షించినట్లు విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది, దీంతో ఇప్పటివరకు మొత్తం 169 మంది భారతీయులను సురక్షితంగా రక్షించారు. నిన్న న్యూఢిల్లీలో విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్, మీడియాతో మాట్లడుతూ.... ఇంకా 275 మంది భారతీయ పౌరులు ఆచూకీ తెలియకుండా ఉందని చెప్పారు.

**NSD**

**UP-FLOOD:**

ఉత్తరప్రదేశ్‌లో పలు జిల్లాలు వరద బీభత్సంతో అతలాకుతమలవుతున్నాయి. అయోధ్య, వారణాసి, అజమ్‌గఢ్, బల్లియా, గోరఖ్‌పూర్, లఖింపూర్ ఖేరి, చిత్రకూట్, బారాబంకీ సహా రాష్ట్రంలోని ఇరవై ఆరు జిల్లాలు వరదల బారిన పడ్డాయి. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఆదేశాల మేరకు వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక పునరావాస చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.

**NSD**

**SANJIO DP-I 05.09.2026**

**REV. PREZ- TEACHERS AWARD**

President Droupadi Murmu today said that a Viksit Bharat will only be possible with quality education. Addressing the National Teachers Award ceremony 2026 in New Delhi on the occasion of Teachers Day, the President

that a society that respects their teachers is a progressive society in right terms.

**BYTE- DROUPADI MURMU**

President Murmu added that academic excellence, skill development and entreneurship plays a crucial role in the development of the nation. The President noted that Establishing India as the Skill Capital of the World, alongside becoming a Knowledge Power is the priority of the country. Highlighting the importance of knowledge as the greatest source of power, she said that education empowers individuals to think independently, make informed decisions and contribute meaningfully to the progress of the nation. The President said that dedicated teachers are the frontline nation builders.

**BYTE- DROUPADI MURMU**

The President also recalled Savitribai Phule’s pivotal role in advancing women's rights and education.

President Murmu today conferred the National Teachers Awards. 48 selected school teachers from 27 States, seven Union Territories and six Organizations of the Central Government received the awards. The President also presented National Awards to 21 teachers and faculties of Higher Education Institutions and polytechnics. Twelve teachers and faculties from central Higher Education Institutions, five from state universities including three government and two private colleges and four from polytechnics including two government and two private polytechnics, have been selected for the Awards. Short documentaries on each awardee depicting the exemplary work done by them were showcased at the event.

Union Education Minister Pralhad Joshi, Ministers of State for Education Jayant Singh and Dr Sukanta Majumdar, Secretary School Education T K Anil Kumar, Secretary Higher Education Dipti Gaur Mukherjee and Secretary Skill Development and Entrepreneurship Debashree Mukherjee were present on the occasion.

**<><>ANUPAM/SHIVANG/VISHNU/1336**

**SANJIO EP-I 05.09.2026**

**JOSHI- TEACHER DAY MSG**

Union Education Minister Prahlad Joshi today said that teachers empower the future of students with knowledge, skills, and confidence. Sharing a video message in a social media post, on the occasion of Teachers Day, Mr Joshi paid homage to the great scholar, philosopher and teacher Dr. Sarvepalli Radhakrishnan. The Minister said that Mr Radhakrishnan was a

visionary teacher whose dedication and contribution towards teaching even today remains an inspiration for all the people. Mr Joshi said that the occasion of Teachers Day offers an opportunity to honor those teachers who are working every day to instil focus, skills and self confidence into the students. He added that this year, 82 outstanding teachers from the fields of school education, higher education, and skill development are being honored with the National Teachers' Award 2026, who have made significant contributions to providing better opportunities to students through innovation, technology, inclusive education, sports, arts, and skills.

**BYTE- PRAHLAD JOSHI**

Mr Joshi noted that the foundation of the country's brighter future is built upon good higher education and dedicated teachers. He expressed his gratitude to all teachers who go beyond imparting knowledge to empower the next generation and strengthen the foundation of a Viksit Bharat.

**<<<>>> SHIVANG/VISHNU/1046**

**SANJIO DP-I 09.05.2026**

**PM- TEACHERS DAY**

Prime Minister Narendra Modi has called upon teachers to go beyond textbooks and play a greater role in preserving childhood while shaping the lives of students. He made these remarks while interacting with the National Teachers' Day Award winners in New Delhi yesterday. While sharing the glimpses of the interaction with Teachers in a social media post, the Prime Minister emphasized that teachers must ensure that the child within every student remains alive, and for that, they should also preserve the child within themselves. He stressed that bringing about real change in children requires teachers to become a part of their lives rather than limiting themselves to the syllabus.

**(PM BYTE)**

Highlighting key health and social issues, Mr Modi expressed concern over excessive screen time among children and suggested encouraging sports, outdoor activities and creative pursuits as effective ways to reduce screen addiction. He also spoke about breast cancer awareness, saying that women are increasingly coming forward voluntarily for health check-ups, reflecting growing awareness. The Prime Minister cautioned against the growing menace of drug abuse, saying awareness must be created

continuously as children may unknowingly fall prey to such substances.

**(PM BYTE)**

The Prime Minister further underlined that Teachers Day is about appreciating the strong contribution of teachers to our society, and noted that it is also a day to pay homage to Bharat Ratna Dr. S Radhakrishnan.

**VISHNU/1044**

**SWATI MP-I 05.09.2026**

**PM-SRCC ADDRESS**

Prime Minister Narendra Modi will participate in the centenary celebrations of Shri Ram College of Commerce (SRCC) in New Delhi today. Mr Modi will also address the gathering on the occasion. Shri Ram College of Commerce, part of the University of Delhi, is one of India's premier institutions of higher education. It is a distinguished centre of learning in Commerce, Economics, and Management. Established in 1926 by eminent industrialist and philanthropist Sir Shri Ram, the college has, over the past century, nurtured generations of scholars, professionals, administrators, entrepreneurs, policymakers, and nation-builders. The centenary celebrations coincide with Teachers' Day. This makes the occasion particularly significant as the nation honours the contribution of teachers and educators in shaping generations and strengthening the foundations of society.

<><><><>**CB/ANUPAM/0420**

**SANJIO DP II 05.09.26**

**S JAISHANKAR-UN ADDRESS**

External Affairs Minister S. Jaishankar is set to address the annual high-level session of the United Nations General Assembly on 26th of this month. Jaishankar will deliver India's national statement during the afternoon session of the General Debate, which will be held from 22th to 28th of this month. The high-level session is taking place against the backdrop of continuing geopolitical conflicts and growing economic pressures, including rising food and fuel prices linked to disruptions in the Strait of Hormuz. The UN General Assembly's high-level week will also feature discussions on several pressing global issues, including the existential threats posed by sea-level rise, pandemic prevention, preparedness and response, climate action and the complete elimination of nuclear weapons. Meanwhile, the process of selecting the next UN Secretary-General is underway. The

upcoming General Assembly session will be the last high-level gathering for current Secretary-General Antonio Guterres, whose second term ends in December this year.

**<><><> VIKAS/PTI/1048**

**SANJIO DP-I 05.09.2026**

**MANOHAR LAL - SWACCHATA CAMPAIGN**

Housing and Urban Affairs Minister Manohar Lal today held an inter-ministerial virtual meeting with Jal Shakti Minister C R Patil and other senior officials to review preparations for Swachhata Hi Seva 2026. In a social media post, Mr Lal said that as the campaign enters its ninth edition, the nation is renewing its commitment to a cleaner and healthier India. He urged citizens to come forward, participate wholeheartedly in the campaign and make Swachhata Hi Seva a true Jan Andolan.

The Swachhata Hi Seva 2026 Campaign will be observed from the 17th of this month to the 2nd of October.

**<><>NITIKA/VISHNU/1340**

**SWATI MP-II 05.09.2026**

**BADMINTON-CHINA MASTERS**

In Badminton, Indian men's doubles pair Satwiksairaj Rankireddy and Chirag Shetty will take on the Malaysian duo of Nur Mohd Azriyn Ayub and Tan Wee Kiong in the semi-final of the China Masters in Shenzhen today. The Indian pair defeated Denmark's Kim Astrup and Anders Skaarup Rasmussen 21-13, 16-21, 21-18 in the quarter-final yesterday. With the victory, Satwik and Chirag reached the semi-finals of the China Masters for the fourth consecutive time.

On the other hand their Malaysian opponents, Azriyn Ayub and Tan Wee Kiong, pulled off a major upset by defeating Indonesia's world No. 7 pair, Sabar Karyaman Gutama and Moh Reza Pahlevi Isfahani, 21-17, 16-21, 21-19. The victory earned them their first-ever Super 750 semi-final appearance.

Meanwhile, India's campaign in the singles events came to an end as Kidambi Srikanth lost to Hong Kong's Lee Cheuk Yiu in the Men's Singles quarter-final. In Women's Singles, Tanvi Sharma went down against Japan's Tomoka Miyazaki.

<><><>**MAYUR/NET/0554 HRS**